జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com


# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 15-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 72 పేజీలు: 4 వెల : రూ.7

# ఖాకీల్లో.. బదిలీ.. టెన్షన్ టెన్షన్




శ్రీకాకుళం క్రైం, జులై 14 (వార్త): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బదిలీల పర్వం కొనసాగుతోంది. తొలుత ఐఏఎస్‌లకు, ఇటీవల ఐపీఎస్‌లకు బదిలీ అయింది. జిల్లాకు సంబంధించి వైసీపీకి అనుకూలంగా పనిచేసిన కొందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లను బదిలీ చేయాలని టీడీపీ శ్రేణులు పట్టుబడుతున్నాయి. రెడ్‌బుక్‌లో పేర్లు ఉన్న వారిపై బదిలీ వేటు వేయాలని నాయకత్వాన్ని కోరుతున్నారు. దీంతో కొందరు పోలీసు అధికారులు ఎమ్మెల్యేలు, మంత్రుల పేషీలు, క్యాంపు కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ వారిని ప్రసన్నం చేసుకునే దిశ పనిలో పడ్డారు. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంతోనూ, వైసీపి నేతలతోనూ సానుకూలంగా మెలిగేవారు,చెప్పినట్టు చేసిన అధికారులు, ఉద్యోగులు ఎవరనేది ఇప్పటికే కూటమి నేతలు ఆరా తీసి మండలాల వారీగా నివేదికను కూడా సిద్ధం చేశారు. వారందరికీ బదిలీ వేటు పడే అవకాశం ఉంది. ఇటీవల ఐపీఎస్‌లను రాష్ట్ర వ్యాప్తంగా బదిలీ అయింది. జిల్లా ఎస్పీగా జీఆర్ రాధిక జీఏడీ కార్యాలయంలో అటాచ్ చేశారు. ఇక్కడికి ఎస్పీగా మహేశ్వరరెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఆయన ఈనెల 16న బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆ తర్వాత పోలీసులకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. దీంతో కొందరు కాసులు వచ్చే పోలీస్‌స్టేషన్లలో పాతుకుపోయారు. అక్కడి నుంచి కదలడానికి ఇష్టపడడం లేదు. ఎంతైనా ఇచ్చుకుంటాం.. ఇక్కడే ఉంటామన్న ధోరణిలో ఉన్నారు. వారంతా నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. జిల్లాలో కొందరు పోలీసు అధికారులు, ఉద్యోగుల్లో భయం పట్టుకుంది. ఎవరు ఉంటారో, ఎవరు ఊడుతారో తెలియక ఆందోళన చెందుతున్నారు. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో పలాసలో గౌతు శిరీషపై అక్కడి పోలీసులు మరీ అతిగా వ్యవహరించారు. ఆమె బయటకు వెళ్లకుండా కట్టడి చేశారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ది అదే పరిస్థితి. టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడుకు సర్జరీ అయిన రెండు రోజులకే ఓ కేసు వ్యవహారంలో జైలుకు కూడా పంపించారు. కూన రవి కుమార్‌పై ఏకంగా 15 కేసులు పెట్టారు. శ్రీకాకుళంలో ఆయన ఇంటివద్ద పోలీసు నిఘా ఉంచారు. టెక్కలిలో టీడీపీ నేతలపై లెక్కలేనన్ని కేసులు పెట్టిన ఉదంతాలు కూడా ఉన్నాయి.

*** కొత్త ఎస్పీ బాధ్యతల అనంతరం బదిలీలు**
*** వైసీపీకి అనుకూలంగా పనిచేసిన వారి పేర్లతో జాబితా**
*** వారిని బదిలీ చేయాల్సిందిగా కొందరు ఎమ్మెల్యేలు పట్టు**
*** ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ కొందరు సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు ప్రదక్షిణలు**

## ఈ స్థలంపై మౌనం ఎందుకో..?

పోలాకి, జలుమూరు జులై 14 (వార్త): పోలాకి కేంద్రంలో ఇందిరా నగర్ కాలనీకి చెందిన నీలి ట్యాంకు ఆవరణలో ఉన్న 126 సర్వే నంబరులో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని కొందరు, కాదు ఆ స్థలం రెవెన్యూ ఉద్యోగికి కేటాయించారని మరికొందరు గుసగుసలు లాడు కుంటున్నారు. ఇలా అందరూలో ఓ చర్చ జరుగుతుంది. ఈ తరుణంలో సదరు వ్యక్తి ఆ స్థలంలో మట్టి వేసి ్నను చేయడంతో ఆ చర్చకు ఊతమిస్తోంది. అయితే ఈ విషయం పలు పత్రికల్లో కథనాలు ప్రచురిత మయ్యాయి. అదికారులకు వివరణ కోరితే... మా దృష్టికి రాలేదనే సమాధానం రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కథనాలపై జనసేన నాయకులు బలగ ప్రవీణ్ కుమార్ తహశీల్దార్కి రెవెన్యూ ఉద్యోగి పేరుపై ఎలా స్థలం కేటాస్తారని ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు మట్టి చదును చేసిన స్థలం వ దిలి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో బోర్డు పెట్టి చేత ్నలు



దులుపుకున్నారని పలువురు అభిప్రాయం ం. చేస్తున్నారు. వాస్తవంగా ఈ ఫిర్యాదుకి గాని, పత్రికల్లో వచ్చిన కథకాలపై గాని రెవెన్యూ అధికారులు స్పందించి నట్లయితే మట్టి వేసి చదును చేసిన స్థలంలో బోర్డు పెట్టి ఈ స్థలం ఎవరికీ కేటాయించలేదని, ఈ స్థలం ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని బోర్డు పెట్టాలు. మరి ఈ విషయంలో రెవెన్యూ అధికారులు మౌనం ఎందుకు వహిస్తున్నారనేది ప్రశ్నార్ధకంగా మిగులుతుంది.

## నీరజా సుబ్రహ్మణ్యంకి నాట్యరవళి అవార్డులు

శ్రీకాకుళం టౌన్ జూలై 14, (వార్త): అభినయ నృత్యానికేతన్ డాక్టర్ .నీరజ శిష్య బృందానికి నాట్యారవలి జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నానికి చెందిన నాట్య ర వళి మ్యూజిక్ అండ్ సన్స్ అకాడమి వారు విశాఖ పట్నం లో కళాభారతి లో ఈనెల11,12,13 తేదీలలో మూడు రోజులు పాటు 35వ జాతీయ స్థాయి కూచిపూడి భరతనాట్యం, ఫోక్ ,కతక్ తదితరనృత్య



పోటీలునిర్వహించారు. పోటీలలో నగరానికి చెందిన శ్రీ అభినయ నృత్యానికేతన్ శిష్య బృందం కె.సింధు శ్రీహర్షిత కూచిపూడి ,భరతనాట్యం ప్రథమ బహుమతి, సెమీ క్లాసికల్ ఫోక్ లుద్వితీయ బహుమతులు సాధించారు.జూనియర్స్ విభాగంలో డి.విశిష్ట, వి . నవ్య శ్రీ ,శ్రీనిధి, భరతనాట్యం లో వైష్ణవి, అక్షయ, యశాస్విని, ఊర్మిళ ఉషశ్రీ, కృతీక్ష,యామిని, లోకేశ్వరి, ప్రదీతి,వైష్ణవి,క్షీరజ్ తదితరులు లు కూడా ప్రతిభ కనపరిచి బహుమతులు సాధించారు. ఆంధ్ర యూనివర్సిటీ థియేటర్ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ రామారావు ,ప్రముఖ నాట్య చార్య నతరాజపరమేశ్వరన్, తులసీదాస్, నాట్య రవలి అధ్యక్షులు ఉమ్మడి మహేష్ బాబు,ప్రముఖ వ్యాపారవేత్త ప్రసాద్, సన్మూర్తి తదితరులు చేతుల మీదుగా నీరజకు, శిష్యబృందం అందుకున్నారు.

## రైతన్నను రాజుగా చూడాలి...

### తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా...
### వ్యవసాయ అధికారులకు మంత్రి అచ్చం నాయుడు సూచన



కోటబొమ్మాళి/టెక్కలి, జులై 14 (వార్త): దేశానికి వెన్నుముక అయిన రైతులు ను తక్కువ పెట్టుబడి తో అధిక రాబడి పొంది రాజులుగా తీర్చిదిద్దే గురుతుర బాధ్యత వ్యవసాయ శాఖ అధికారుల పైనే ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు సూచనలు చేశారు. ఈ మేరకు ఆదివారము నాడు నిమ్మాడలో తన స్వగృహంలో కలిసిన వ్యవసాయ అధికారులకు పొలంబడిపై కీలక సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతుల కోసం అమలు చేయుచున్న గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ పొలంబడి, భూసార పరిరక్షణ, భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, రాయతీ పై విత్తనాల సరఫరా, గ్రామ స్థాయి లో విత్తనోత్పత్తి, వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రీయ వ్యవసాయం వంటి శాస్త్రీయ అంశాలపై పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పారదర్శకంగా రైతులకు సేవలు అందించాలని, సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి రైతుల సమస్యలకు సకాలంలో సూచనలు అందించాలని పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి" సాధించే దిశగా రైతులను



ముందుకు నడిపించడానికి "పొలం పిలుస్తోంది". కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. పొలంబడి కార్యక్రమాన్ని విస్తృతంగా రైతులకు చేరువ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## 'జగనన్న ప్రాణవాయువు'ను గాలికి వదిలేసారు..



నరసన్నపేట, జలుమూరు జులై 14 (వార్త): నరసన్నపేటలోని వంద పడకల ఆసుపత్రిలో గత వ హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న ప్రాణవాయువ్ప్లుంట్ను పట్టించుకోకపోవడంతో మూలకు చేరింది. నాడు కోవిడ్ సమయంలో కరోనా బారిన పడిన రోగులను క్ష్పాడుకునేందుకు గాను ఆక్సిజన్ ప్లాంట్లను లాలో విరివిగా ఏర్పాటు చేశారు. కొన్ని లక్షల రూపాయలు వీటికోసం ఖర్చు చేశారు. అయితే దీనిని పర్యవేక్షించాల్సిన అధికారులు ప ట్టించుకోకపోవడంతో నేడు ఈ దుస్థితికి చేరింది.

# జీపీఎస్ అమలుకు రాజపత్రం విడుదలపై నిరసన



మందస, జులై 14 (వార్త): సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగు ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానని చెప్పిన పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జీవోను విడుదల చేయలేదని, ఇప్పుడు పాత తారీఖు లతో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గున్న రమేష్ తీవ్రంగా ఖండించారు. హరిపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్

### యుటీఎఫ్ ఆధ్వర్యంలో గెజిట్ కాపీలు దహనం

ఉద్యోగులందరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదలచేయటం ఉద్యోగ ఉపాధ్యాయులు మోసపుచ్చుటమేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజ పత్రాన్ని రద్దు చేయాలని, తక్షణం పాత పెన్షన్ ని పునరుద్ధరించడానికి కోసం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు డిమాండ్ చేశారు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా అపాయింట్ అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్ధరించడానికి కూడా చర్యలు తీసుకోవాలని మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు కోరారు. రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు అంబేద్కర్ జంక్షన్, హరిపురం నందు గెజిట్ కాపీలను మండల శాఖ దగ్ధం చేసింది. వెంటనే జిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరణ చే యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిన్నింటి కొండలరావు, కంసరాన మాధవరావు, జిల్లా కౌన్సిలర్లు తరిణి సోమేశ్వరరావు, గున్న చంద్రశేఖర్, మజ్జి శివకేశ్వరరావు, ధర్మాపు కిరణ్ , జె సోమేశ్వరరావు, రత్నాల సోమేశ్వరరావు, బత్తిన రామారావు, దున్న దుర్గాప్రసాద్, మార్పు సుజాత, తెంబ గంగారావు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మకు ఆసాడమాస సారె....

### చరిత్రలో మొదటిసారిగా జూలై నెలలో వంశధార నీరు...
### వంశధారకు హారతులిస్తున్న రైతులు ..
### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నియోజకవర్గంలో రైతుల ఆనందం
### బూరగం గ్రామంలో వినూత్నంగా గంగా హారతి

టెక్కలి, జులై 14 (వార్త): శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం రైతాంగంలో ఆనందం ఉప్పొంగింది వరుణుడు కరుణచోపక వర్షాలు కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో జూలై మొదటి వారంలోనే వంశధార నీరు రావడంతో పాటు తమ గ్రామానికి ఆధారమైన చెరువులో కూడా నీరు చేరుతుండటంతో ఆనందానికి అవధులు లేవు.. దీనితో రైతాంగానికి ప్రధాన వనరు అయిన గంగమ్మ తల్లిని ఘనంగా గౌరవించుకోవాలనుకున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు వంశధార అధికారులతో కలిసి తమ గ్రామంలో ఉన్న గంగమ్మ తల్లికి తమ కన్న బిడ్డల భావించి ఆసాడపు సారినందించారు. .నిత్య సౌభాగ్యతవాతిగా ఉండేందుకు హిందూ సంప్రదాయంలో తమ బిడ్డలకు పెట్టే ఆసాడపు సారే పసుపు కుంకుమ గాజులు పువ్వులు చీర వంటివి సమర్పించారు.

వివరాల్లోకెళ్తే

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు టెక్కలి నియోజకవర్గం లో వంశధార నీరు గలగల పారుతుంది. గత వైయస్సార్ పార్టీ ప్రభుత్వ హయాంలో కనీసం వంశధారకాలువలు బాగు చేయక నీరందని పరిస్థితిలో రైతుల ఇబ్బంది పడ్డారు వంశీధర్ నీరు ఎప్పుడు వస్తుందో ... బూరగం వరకు ఎప్పుడు వస్తుందో కూడా తెలియని పరిస్థితి.ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అర్జున్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపించి 20 రోజుల్లో వంశధార కాలువ పూడికతీత పనులు పూర్తిచేసి వంశధార నీటిని విడిచిపెట్టారు ..ఈ నేపథ్యంలో టెక్కలి నియోజకవర్గం బూరగం గ్రామంలో 58 ఆర్ కాలువ పరిధి రాధాకాంత సాగరంకు వంశధార నీరు చేరింది దీనితో



గ్రామస్తులు రైతులు ఆనందంతో ఆ నీటికి హారతులు పట్టి ఆనందం వ్యక్తం చేశారు వేలాది ఎకరాలు ఆయికట్టు ఉన్న ఈ చెరువు నిండితే పంటలు పండడం తథ్యమని రైతులు నమ్మకం ఈ నేపథ్యంలో వంశధార ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి శేఖర్ . వంశధార ప్రాజెక్టు చైర్మన్ మల్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ పోకల నగేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

జూలై నెలలో నీరు రావడం ఇదే మొదటిసారి..

ప్రస్తుతం నెలకొన్న వర్షా బావ పరిస్థితుల మధ్య జూలై నెలలోనే వంశధార నీరు రావడం చరిత్రలో ఇదే మొదటిసారి అని వంశధార డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మల్ల బాలకృష్ణ అన్నారు ఇందుకు కృషి చేసిన మంత్రి అచ్చం నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాత్రి పగలు వంశధార ప్రధాన కాలుపై పూడికతీత పనులు చేపట్టి నీ అందించడం జరిగిందని తెలిపారు.


ప్రతి ఎకరాకు నీరందిస్తాం

వంశధార ప్రధాన కాలువ ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ శేఖర్ తెలిపారు ఈ మేరకు బూరగం గ్రామస్తులు వంస్తార నీటికి సారి పెట్టి హారతులు ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో నీరందించే దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. రైతన్నకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తామని తెలిపారు.

# పూర్వ విద్యార్థి కర్రి పాపారావు ఔదార్యం

### చదువుకున్న విద్యాలయానికి
### రూ.1.50లక్షలు విరాళం

మందస, జుల్కై 14 (వార్త): ఉన్న ఊరు.. కన్నతల్లి.. చదువులమ్మ.. ఎంతో గొప్పవి. వీటి ప్రాశ్రస్థ్యాన్ని పెద్దలు చెబుతూ ఉంటారు. ఎంత ఎత్తుకు ఎదిగినా.. కొందరు ఒదిగి ఉంటారు. జన్మభూమిని, అమ్మ, విద్యాబుద్దులు నేర్పిన విద్యాలయాన్ని ఎంత ఉన్నతంగా ఎదిగినా మరవరు. ఇందుకు చక్కని ఉదాహరణే కర్రి పాపారావు. మందస మండలంలోని వెంకటవరదరాజపురం గ్రామానికి చెందిన ఆయన మందస పట్టణంలోని శ్రీరాజాశ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్నారు. 1988-89వ సంవత్సరపు బ్యాచ్‌కు చెందిన ఆయన పస్రుతం కర్నాటక రాష్టంలోని రాయచూర్‌లో పని చేస్తున్నారు. ఫార్మసూటుకల్‌లో అసోసియేటట్ వైస్ పెస్రిడెంట్‌గా ఉన్నారు. తాను చదువుకున్న సరస్వతీ నిలయం శిథిలావస్థకు చేరుకుందని అప్పటి క్లాస్‌మేట్స్ ద్వారా తెలుసు కున్నారు. పూర్వ విద్యార్థులంతా ఏకమై మందస ఐకానిక్ విద్యాలయం బాగు చేస్తున్నారని తెలుసుకున్న ఆయన తన వంతుగా లక్షా యాభై వేల రూపా యలను అందించారు. ఎప్పుడు చదువు నేర్పిన బడి అభివృద్ధికి ఆయన చేసిన సాయం పట్ల స్థానికులు అభినందనలు తెలి పారు. కాగా, ఎక్కువ మొత్తంలో పాపారావు ఇచ్చిన విరాళం దాతలకు ఆదర్శంగా మారింది.



## థర్మల్ అమరులకు ఎమ్మెల్సీ నివాళి



సోంపేట జులై 14 (వార్త): సోంపేట థర్మల్ ఉద్యమంలో పోలీసు కాల్పులకు గురై అమరులైన గొనప కృష్ణమూర్తి,బెందాలం కృష్ణమూర్తి,గున్న జోగారావు లకు శాసనమండలి సభ్యులు నర్తు రామారావు ఆదివారం నివాళులు అర్పించారు .అనంతరం స్మారక స్థూపం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తడి నేలల్లో ఎటువంటి పరిశ్రమలు లేకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని అన్నారు .అనంతరం ఫోటోలకు థర్మల్ వ్యతిరేక ఉద్యమ స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు...ఈ కార్యక్రమంలో జనసేన ఇఛ్చాపురం నియోజకవర్గ బాధ్యుడు దాసరి రాజు ,పర్యావరణ పరిరక్షణ సమితి ,తీరప్రాంత మత్స్యకార ఐక్యవేదిక నాయకులు ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## టీడీపీ నేత శ్రీరాములు కుటుంబానికి ఎంఎల్‌ఏ శిరీషా పరామర్శ



మందస, జులై 14 (వార్త): మందస మండలంలోని ఉద్దాన పాత్రతమైన సువర్ణాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దాసరి శ్రీరాములు ఇటీవల ఆకస్మికంగా మరణించారు. శ్రీరాములు కుటుంబాన్ని పలాస నియోజకవర్గం ఎంఎల్‌ఏ గౌతు శిరీషా పరామర్శించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. శ్రీరాములు మరణం పార్టీకి లోటన్నారు. పార్టీ అభివృద్ధికి శ్రమించిన నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యకమ్రంలలో పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, నాయకులు భీమారావు, కరగాన వాసు, మండల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరజాంలో వైద్య శిబిరం



పోలాకి, జలుమూరు జులై 14 (వార్త): పోలాకి మండలం ఉరజాం పంచాయతీలో జ్వర పీడితులు ఉన్నట్లుగా గుర్తించి ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించామని పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనాథ్ తెలిపారు. ఆదివారం ఇంటింటా సర్వే నిర్వహించి రోగులను్తిస్తున్నామన్నారు. ఈ క్రమంలో అక్కడికక్కడే రోగులకు వైద్య సహాయం అ ందించి, మందులు కూడా అందజేస్తున్నామన్నారు.

## అధికారులకు నోటీసులు

జలుమూరు జులై 14 (వార్త): తాము సాగుచేస్తున్న భూములను ఎల్‌ఎన్పటకు చెందిన ఓ వ్యక్తి వేరే వారికి విక్రయించారని జలు మూరు మండలం మాకివలస (ఎస్టీ) కి చెందిన గిరిజనులు ఇటీవల జాతీయ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఉన్నతాధి కారులకు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు ఇచ్చినట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్తు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి శనివారం పేర్కొ న్నారు. నెల రోజుల్లోగా వివరణ ఇవ్వాలని తెలిపినట్లు ప్పారు.

## మూతపడే దిశగా ఎంపీపీ పాఠశాల



నరసన్నపేట, జలుమూరు జులై 14 (వార్త): నరసన్న పేటలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మూతపడే దిశగా చేరుకుంది. గతంలో ఎంతో మంది విద్యార్థులు చదువుకున్న ఈ పా ఠశాల నేడు సంఖ్య తక్కువ కావడంతో ఈ పరిస్థితి నెల కొంది. గత విద్యా సంవత్సరంలో కేవలం 5 నుంచి 8 మంది విద్య్యర్థులతో కొనసాగింది. ఈ ఏడాది ఒక్క విద్యార్థి కూడా చేరకపోవడంతో ఇక్ కడి ఉపాధ్యాయురాలను వేరే పాఠశాలకు పై పంపారు.

## డివికే జన్మదినోత్సవం



శ్రీకాకుళం టౌన్ జూలై 14, (వార్త): ఆల్ ఇండియా శిష్ఠ కరణ సంఘం అధ్యక్షులు డివి కృష్ణారావు జన్మదిన వేడుకలు హైదరాబాదులో ఆదివారం వారి స్వగృహం ఆవరణలో కన్నుల పండుగ జరిగాయి. ఈ వేడుకకు హైదరాబాదు శిష్టకరణ సంఘ సభ్యులతో పాటు రాష్ట్రంలో గల ప్రాంతల నుండి సంఘ నాయకులు హాజరై డివికె కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బారువ రైతులు శ్రమదానం.. సాగునీటి సమస్యకు పరిష్కారం



సోంపేట వార్త జులై 14: సుమారు 3000 ఎకరాలకు సాగునీరు అందించే బారువ గ్రోయన్ వద్ద బారువ రైతు సంఘం అధ్యక్షులు సాన కామేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున రైతులు చేరుకుని శ్రమదానం తో ఆదివారం సమస్యను పరిష్కరించారు. గ్రోయిన్ పొడవునా పేరుకు పోయిన ,పిచ్చిమొక్కలు తొలగించి సాగునీటి ప్రవాహానికి ఎదురైన అడ్డంకులు తొలగించారు.ప్రతీఏటా రైతులు శ్రమదానం తో పొలాలకు సొంత నిధులు వినియోగిస్తూ ,సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లుం రైతులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బారువ జింకిభద్ర ,పలాసపురం బెంకిలి రైతుల పాల్గొన్నారు.

## సారవకోటలో వినియోగానికి నోచుకోని ప్రభుత్వ భవనాలు



సారవకోట, జలుమూరు జులై 14 (వార్త): సారవకోట మండలం వాండ్రాయిలో సచివాలయం, కేంద్రం, ఆర్బీకే భవన నిర్మాణాలు పూర్తిగో ఈ ఏడాది మార్చి 4న గత ఎమ్మెల్యే కృష్ణదాస్ ప్రా రంభించారు. 4 నేలలు అవుతున్నపాటికి వినయగానికి నోచుకోలేదు . బిల్లు చెల్లింపులు జరగక పోవడంతో గుత్తేదారులు భవనాలకు సంబంధించిన తాళాలు ఇవ్వలేదని సమాచారం. సమస్యను ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తామని ఎంపీడీవో రాంబాబు తెలిపారు.

## డంపింగ్ యార్డును తలపిస్తున్న రహదారి



సారవకోట, జలుమూరు జులై 14 (వార్త): ఆర్అండ్బీ రోడ్డుకు పక్కన లక్ష్మీపురం గ్రామానికి సమీపం లో ఖాళీ కొబ్బరి బొండాలు పడేస్తున్నారు. ఖాళీ కొబ్బరి బొండాలు, వ్యర్థాల నిల్వలు పడేస్ తుండటంతో దోమలు వ్యాపిస్తాయని వైద్యులు అవగాహన కల్పిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వర్షాకాలం కావడంతో వ్యాధులు వ్యాపిస్తాయని సమ పంలో ఉన్న గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

## బెండిగేటు కూడలిలో మొక్కలు నాటారు..



పలాస, జులై 14 ( వార్త): వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి పంచాయతీ పరిధిలో ఉన్న బెండిగేటు జాతీయ రహదారి, పరిసరాలలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతగిరి, వెంకటాపురం, ఇతర గ్రామాల ప్రయాణికులు టెక్కలి, శ్రీకాకుళం వెళ్లేందుకు బస్సుల కోసం మండు ఎండలో వేచి ఉండి ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో రావిచెట్టు మర్రి చెట్టును నాటారు. భవిష్యత్తులో మొక్కలు పెద్దవై నిలువు నీడ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నమని అన్నారు. ఈ మొక్కలను కొత్తపల్లి చిన్నాచారి సమకూర్చగా, ఈ కార్యక్రమంలో ఉంగ భుజంగరావు, నీలాపు కృష్ణారావు, రంది పోలయ్య, బందాపు తిరుమల, జనపాన గణేష్ రెడ్డి, దాసరి సింహాచలం, లక్కోజు ప్రకాష్, ఠాగూర్, జగదీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణావతారంలో జగన్నాథుడు



శ్రీకాకుళం టౌన్ జూలై 14, (వార్త): నగరం లోని మొండేటి వీధిలో వెలసియున్న శ్రీ లలిత సహిత శివకామేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీ శిరిడి సాయిబాబా మందిరం ఆవరణలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవం భాగంగా 8వ రోజు ఆదివారం శ్రీ జగన్నాథ స్వామి వారు కృష్ణ వతారం లో దర్శనమిచ్చారు. అలాగే ఇల్లీసుపురం లో ఉన్న జగన్నాదస్వామీ ఆలయం లో జగన్నాథస్వామీకృష్ణ వతారం లో అలంకరించారు. అనేక మంది భక్తులు క్యూ లైన్ లో దర్శించుకున్నారు. సోమవారం సాయంత్రం 6గంటలకు మారురథా యాత్ర ఒరిస్సా సాంప్రదాయం ప్రకారం ఉంటుందని బాలు పానీగ్రహీ తెలిపారు. గుజరాతి పేట జగన్నాదస్వామీ ఆలయం శ్రీ సత్యనారాయణ అవతారం లో అర్చకులు పెంట శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అలంకరించారు. భక్తులు అలంకారం లో ఉన్న జగన్నాదస్వామి ని దర్శించుకున్నారు.

## గుంతలుమయం.. తోటపాలెం రోడ్డు



శ్రీకాకుళం టౌన్ జూలై 14, (వార్త): శ్రీకాకుళం నగరం లోని తోటపాలెం మట్టి రోడ్డుపై సిమెంట్ రోడ్డు వేయాలని తోటపాలెం ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు గొండు శంకర్ తోటపాలెం ప్రాంతానికి రోడ్డు వేసి ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని కోరుకుంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డుపై నీరు చేరి రోడ్డు మార్గమంతా గుంతలుమయంగా దర్శనం ఇస్తున్నాయి. కొన్నేళ్లుగా ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకుంటున్నా, తోటపాలెం రోడ్డు కష్టాలు తీరడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. టిడిపి నాయకులు తోటపాలెం రోడ్డు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని ప్రజలు కోరుకుంటున్నారు.

# జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం అమలు చేయాలి




శ్రీకాకుళం టౌన్ జూలై 14, (వార్త): జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం స్థానిక ఎన్జీవో హెూంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలోని 13 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం అమలవుతుందని ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పింఛన్ అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టాలన్నారు. 13 రాష్ట్రాల్లో పింఛన్ అమలు చేసే విధానాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి చెందిన అధికారులను పంపాలని అవసరమైతే జర్నలిస్టు ప్రతినిధులు కూడా పరిశీలనకు విచ్చేసినందుకు అవకాశం ఉండాలని ఆయన పేర్కొన్నారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జర్నలిస్టులు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు న్యాయమూర్తులతో పాటు అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఇచ్చిన జీవో విధానాన్ని అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వాలు హాయంలో చివరి రోజుల్లో ఇళ్ల స్థలాల అంశాన్ని తెరపైకి రావడం మినహా కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సమగ్రమైన విధానాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో సీసీఎల్ఏ పరిధిలో స్థలాలను ఎంపిక చేసి జిల్లాల్లో ఉండే జర్నలిస్టులకు స్థలాలు కేటాయించాలని కలెక్టర్లు, తహశీల్దారు లకు స్థలాలు ఎంపిక చేసే విధానం తీసుకురావడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేయాలని అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్ట్ సంఘాలకు స్థానం కల్పించాలని అర్హులైన జర్నలిస్టులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని ఆంజనేయులు కోరారు. ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సదాశివుని క్రిష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, బీఎస్పీ నాయకుడు సూర్యనారాయణ, ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖా జిల్లా నేతలు జి.శ్రీనివాస్,డి.రవికుమార్,కొండబాబు మీడియా జేఏసీ కన్వీనర్ ఎస్ జోగినాయుడు, ఎన్ఏజే జాతీయ కార్యవర్గ సభ్యులు సత్తారు భాస్కరరావు ,ఏపీడబ్ల్యుఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పి నారాయణ మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ కు జర్నలిస్ట్ నేతలు వివరించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తన పరిధిలో ఉండే సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ హామీ ఇచ్చారు. జర్నలిస్టు నేత జి ఆంజనేయులుకు గొండు శంకర్ సత్కరించారు. గొండు శంకరకు జర్నలిస్టులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్వి రమణ కార్యదర్శి జి లక్ష్మణరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధవళ ఆనందరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి భీమారావు తవిటయ్య, గురుగుబిల్లి నర్సింగరావు బగాది వాసుదేవరావు గంగు మన్మధరావు బేరి చిన్నారావు చౌదరి గోపాల్ ఎస్ పి ఎన్ రాజు, అల్లు వెంకటరమణ మీడియా జేఏసీ ప్రతినిధులు ఎస్ ఎస్ రత్న కిషోర్ బొచ్చున లక్ష్మణరావు, జోగి నాయుడు జి షణ్ముఖరావు ఏ గుహనంద్ గంజి ఎజ్రా, ఎంఏవి సత్యనారాయణ,రౌతు సూర్యనారాయణ, టెంక శ్రీను ,ఏపీబీజేఏ జిల్లా నేతలు సిపాన రమేష్, గొంద్యాల ప్రశాంత్,పక్కి వేణు,పంగ వెంకటరమణ,జి.జనార్ధనరావు,శివ తేజ,రాధాకుమారి తోపాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన జిల్లా కమిటీ ప్రతినిధులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గరిమెళ్ళ పోరాట స్ఫూర్తి ఓ చరిత్ర



శ్రీకాకుళం టౌన్ జూలై 14, (వార్త): గరిమెళ్ళ పోరాట స్ఫూర్తి ఓ చరిత్ర అని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఏజే జాతీయ నేత జి. ఆంజనేయులు అన్నారు. నగరంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనంలో స్వాతంత్ర సమరయోధులు, ప్రజా కవి గరిమెళ్ళ సత్యనారాయణ జయంతి వేడుకలు కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో రచనలు, పాటలు, అక్షర రూపంలో గరిమెళ్ళ ప్రధాన భూమిక పోషించారు అన్నారు. స్వాతంత్ర సమరంలో గరిమెళ్ళ, స్వాతంత్రానంతరం జర్నలిస్టు ఉద్యమంలో మానుకొండ చలపతిరావు కీలకంగా వ్యవహరించారని వీరిద్దరూ శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు కావడం గొప్ప విషయం అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ మాజీ పాలకవర్గ సభ్యులు డాక్టర్ జామి భీమశంకర్, ఇంటాక్ ప్రతినిధి వావిలపల్లి జగన్నాథ నాయుడు, ట్రస్ట్ ప్రతినిధి కొంక్యాన వేణుగోపాల్, ఏపీడబ్ల్యుఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ ప్రసంగించారు. తెలుగు పండితులు అవధాని పైడి కరుణాకర్ గరిమెళ్ళపై పలు గీతాలను ఆలపించారు. కొంక్యాన ట్రస్ట్ చైర్మన్ కొంక్యాన మురళీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు ఎం వి ఎస్ ఎస్ శాస్త్రి నక్క శంకర్రావు, తర్లాడ అప్పలనాయుడు, ఏపీ డబ్ల్యూజేఎఫ్ విశాఖ జిల్లా ప్రతినిధులు జి శ్రీనివాస్ డి రవికుమార్, కొండబాబు, కొంకాన శివశంకర్ పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న జూనియర్ చిరు ధర్మతేజ




కొత్తూరు, జులై 14 (వార్త) : అతను ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి, మెగాస్టార్ చిరంజీవి అంటే అతనికి అమితమైన అభిమానం. చిరంజీవి పాట వస్తే చాలు తన అభిమాన హీరోలా మారిపోతాడు. అతనిలాగానే నడుస్తాడు,అతనిలాగానే డాన్స్ చేస్తాడు ఒక్క మాటలో చెప్పాలంటే చిరంజీవిలా పరకాయ ప్రవేశం చేస్తాడు. స్టేజ్ మీదకు అతను వస్తుంటే అచ్చం మెగస్టార్ వస్తున్నట్లే అనిపిస్తుంది.అంతటి అభిమానంతో పలు స్టేజ్ ల మీదా చిరంజీవి డూప్ లా ప్రోగ్రాంలు చేస్తున్నా చిరంజీవి ని ఒక్కసారి ఐనా కలవాలి అనే అతని కోరిక మాత్రం ఒక కలలా మిగిలిపోయింది.పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండలానికి చెందిన పొగిరి ధర్మతేజ (జూనియర్ చిరు) శనివారం నాడు ఒక ప్రముఖ ఛానెల్ ల్లో ప్రసారం అయినా కిరాక్ బాయ్స్-కిలాడి గర్ల్స్ అను ప్రోగ్రాం లో మెగాస్టార్ కి డూప్ లా కొన్ని పాటలకు స్టెప్పులు వేసి ప్రేక్షకులకు అలరించారు.జడ్జి లను కూడా తనవైపు చూసేలా ఆకట్టుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారుగా 25 సంవత్సరాల నుంచి చిరంజీవి కి డూప్ గా అనేక స్టేజిలా మీదా జూనియర్ చిరంజీవి లా కళారంగంలో కొనసాగుతున్నానని.మెగాస్టార్ పై అభిమానంతో డాన్స్ మీద ఇష్టంతో ఎన్ని కష్టాలు వచ్చిన ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా కళారంగంలో చిరంజీవి కి డూప్ లా జూనియర్ చిరంజీవి లా నటిస్తూనే ఉంటానని తన ఇష్టాన్ని స్పష్టం చేసారు.

## సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



జలుమూరు జూలై 14,(వార్త): జిల్లాలో ప్రతి ఒక్క ఎకరాకు సాగునీరు అందించడమ్మ లక్ష్యంగా నేడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నా యుడు ఎంతో కృషి చేస్తున్నారని మాజీ పీఏసీఎస్ ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్ తెలిపారు. ఆదివారం జలుమూరు మండలం 25 ఆర్ వంశధా ర కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేశారు. డీఈ మాట్లాడుతూ .. ఈ కాలువ ద్వారా కోటబొమ్మాళి, పోలాకి, సంతబొమ్మాలి మండలాలకు సుమారు 21 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు.

## బూర్జ కోటేశ్వరరావుకి సన్మానం



శ్రీకాకుళం టౌన్ జూలై 14,(వార్త): మణి పాత్రునీ క్రియేట్ అకాడమీ,ఆధ్వర్యంలో కోటి గీతల చిత్రకారుడు కి ఘనంగా సత్కరించారు. ప్రముఖ రేఖా చిత్రకారులు బూర్జ కోటేశ్వరరావు(పలాస కాశి బుగ్గ) కు ఎంసీఏ అధినేత నాగేశ్వరరావు మాట్లాడుతూ కోటేశ్వరరావు చిత్ర కారులు కు మార్గదర్శి అని అన్నారు.రేఖా చిత్రాలలో అంది వేసిన చేయని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కోటేశ్వరరావు ఎంసీఏ అకాడమీలో చిత్రలేఖనంలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు చిత్రకళలోని మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీవీ ఆర్ మూర్తి, రాణి నాయుడు చిత్రలేఖన విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిలో జర్నలిస్టులు

# భాగస్వామ్యం కావాలి

శ్రీకాకుళం టౌన్ జూలై 14,(వార్త): జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. జర్నలిస్టులు పాత్రికేయ విలువలు పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుల పర్యటనలో భాగంగా స్థానిక ఎన్జీఓ హోంలో ఏపీ డబ్ల్యూజె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా శంకర్ మాట్లాడుతూ, తమ కలంతో సమాజాన్ని మేల్కొలిపే జర్నలిస్టులు కూడా గత అయిదేళ్లలో చాలా కష్టాలు అనుభవించారని ఆవేదన వ్యక్తం చేసారు. సొంత చానెల్స్, పేపర్లకు ప్రయోజనం కల్పించిన ప్రభుత్వం మిగిలిన పాత్రికేయ రంగాన్ని పక్కన పెట్టిందన్నారు. సమాజంలో జరుగుతున్న దారుణాలు, అవినీతిని వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పాత్రికేయులదేనన్నారు. గత పాలకుల నిరంకుశ విధానాలతో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్ర అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలని కోరారు. పాత్రికేయులకు టీడీపీ మొదటి నుంచి సముచిత గౌరవం ఇస్తోందని, కూటమి ప్రభుత్వంలోను అదే గుర్తింపు, గౌరవం కల్పిస్తుందని చెప్పారు. వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జర్నలిస్ట్ హెల్త్ స్కీం ను పొడిగించడం జరిగిందని తెలిపారు.



అనంతరం ఏపీ డబ్ల్యూజె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ ఏ జె జాతీయ నాయకులు జి. ఆంజనేయులును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా సత్కరించగా, ఫెడరేషన్ ప్రతినిధులు, జర్నలిస్టులు ఎమ్మెల్యే గొండు శంకర్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూజె ఎఫ్ విశాఖ అర్బన్ అధ్యక్షులు పి. నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఫిర్యాదుతో కలెక్టర్ ఎస్పీలకు ఎస్టీ కమిషన్ నోటీస్

జలుమూరు జూలై 14, (వార్త): మూడు తారాల నుంచి తాము సాగు చేస్తున్న భూములు ఇప్పుడు తన వంటు ఊన్న సత్యనారాయణ గుప్త విక్రయిం చడానికి ప్రయత్నం చేస్తున్నారని జలుమూరు మండలం మర్రి వలస పంచాయతీ మాకి వలస గ్రామానికి చెందిన ఆదివాసీలు వాడవలస ఉత్తరయ్య మరికొందరు గత నెల 25 న జాతీయ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఎస్పీలకు శుక్రవారం శుక్రవారం నోటీసులు నోటీసులు



జారీ చేశారు. వారం రోజుల్లోగా దీనిపై తమకు సమాధానము ఇవ్వా లని కోరారు .. వివరాలలోకి వెళితే మాకి వలస గ్రామంలో సుమారు 50 ఆదివాసి కు టుంబాలు మూడు దశాబ్దాలుగా తమ గ్రామం చుట్టూ కొంత భూమిని సాగు చేస్తున్నా రు. అయితే ఇప్పుడు కొత్తగా ఊ న్న సత్యనారాయణ గుప్త అనే వ్యక్తి ఎస్టీ మాకే వలస వలస గ్రామం చుట్టూ తనకు 150 ఎకరాల భూమి కి పట్టా అలాగే మాకి వలస గ్రా మంలో కూడా తమకు భూమి ఉందని ఈ భూమి భూమి మీదకు రావడంతో గొడవ ప్రారంభమైంది ఆదివాసి కుటుంబాలలో కుటుంబాలలో 90 సంవత్సరాల వృద్ధురాలు సమాచారం ప్రకారం ఆమె నుంచి భూములు భూములు తమ కుటుం బాలు సాగు చేస్తున్నారని ఇం దులో వరి మినప పెసర రాగి మొదలగు పంటలు పం డిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. గత కొద్దిరోజులుగా ఆదివాసీలకు గుప్తకు మధ్య తగ్నదాలు జరుగుతున్నాయి. భూములపైనే కాకుండా తమ గ్రామం లోని ఇళ్ల మధ్య సరిహద్దు రాళ్లు పాతి ఆది వాసీలకు భయభ్రాంతులకు గురి చేస్తుండ డంతో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు వాబయోగి దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీవోక్షేత్రస్థాయి పరిశీలన చేసి గుప్త కు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినలేదని తెల న్తుంది. తాత ముత్తాతల నుండి మూడు తరాలుగా ఆదివాసీలు సాగు చేస్తున్ న భూమి గుప్తా తనదనడం పై సిఐడి విచారణ జరిపించాల ని యోగి కోరుతున్నారు. గుప్త తమను వేధించడంతో ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశామని దీనిపై జిల్లా కలెక్టర్ కు ఎస్ పికి నోటీసులు అందాయని ఆదివాసీలు తెలిపారు. ప్రభుత్వం కూడా తమ గోడును అర్థం చేసుకుని తమకు న్యాయం జరిగేటట్లు చూడాలని ఆదివాసులు కోరుతునారు.

## ముగిసిన ద్విశతావధానం



శ్రీకాకుళం టౌన్ జూలై 14, (వార్త): తెలుగు భాష లో అవధానం మణిమకుటమని, సాహిత్యప్రక్రియ లో మణి మకుటమణి అని అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దగ్గర ద్వి శతవధానం చేయడం నా పూర్వ జన్మసుకృతమని అవధాని బులుసు అపర్ణ అన్నారు. సుమిత్ర కళా సమితి ఆధ్వర్యంలో పులఖండం వెంకట రమణ మూర్తి వేదిక పై ఆదివారం ఐదవ రోజు దారణ తో ముగిసింది. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం నుంచి వచ్చినఅవదాని పేరిరవి కుమార్, కొవ్వూరు నుంచి వచ్చిన అవధాని దోర్బల ప్రభాకరశర్మ మాట్లాడుతూ తెలుగు భాష మృత భాష కాదని, మాతృ భాష అని ఇలాంటి అవధానాలు, కవిసమ్మేళణంలతో తెలుగు భాష బ్రతికె ఉంటుందని అన్నారు. ప్రతీ సంవత్సరం అవధాన కార్యక్రమం చేపట్టడం ఆనందదాయాకమని అన్నారు. 50సమస్యాపూ ర ణలుకి , 50 ధత్త పదులు కి 50 వర్ణనలకు ప్రాశ్నికులు



అడిగిన ప్రశ్నలకు అవధాని బులుసు అపర్ణ పద్యరూపం లో విరామం ఇవ్వకుండా మొత్తం పూరణం చేశారు.అనంతరం జరిగిన విజ్యోత్సవ సభ లో అవధాని బులుసు అపర్ణ ను సుమిత్ర కళా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి గుండ అప్పలసూర్య నారాయణ మాట్లాడుతూ సుమిత్ర కళా సమితి సంస్థ అనేక స్కంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ తెలుగు బాషా బిమానం చాటుకుంటుందని కొనియాడారు.అనంతరం 216 మంది ప్రాశ్నికులను సన్మానించ్చారు. ఇప్పిలి శంకర్ శర్మ,పులఖండం శ్రీ నివాసరావు, కొమ్మనా సురేష్,మండవల్లి రవి, గుత్తు చిన్నారావు, వి. వి. ఆర్. మూర్తి,నీరజా సుబ్రహ్మణ్యం,నక్క శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు

ఆమదాలవలస జూలై14(వార్త) కురుస్తున్న వర్షాలు, తుపానుల కారణంగా దోమలు, అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మండలంలోని నిమ్మతొర్లువాడ పంచాయతీలో సర్పంచ్ సోమరాజు శ్రీదేవి ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పాతనిమ్మతొర్లువాడ గ్రామంలోని డ్రెయినేజీలలో మురుగును తొలగించి శుభ్రం చేశారు. చెత్తచెదారాలను జేసీబీ యంత్రం, ట్రాక్టర్ల ద్వారా తొలగించారు.దగ్గరుండి పర్యవేక్షించిన సర్పంచ్ ప్రతినిధి తేజేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల గ్రామాలలో డయేరియా వ్యాప్తి అధికంగా ఉండటంతో నెల్లిపర్తి గ్రామంలో ఒకరు మృత్యువాత పడ్డారని,అలాంటి ఘటనలు మా పంచాయతీలో జరగకూడదని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సిరిపురపు ధర్మారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కృష్ణ,టీడీపీ నేత గొల్లంగి సింహాచలం,జనసేన నేతలు పొట్నూరు ప్రసాదరావు, పొట్నూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది



నరసన్నపేట , జలుమూరు జూలై 14,(వార్త): యోగతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని,మనిషి జీవన గమనంలో యోగా భాగం కావాలని మాజీ జడ్పిటిసి సభ్యురాలు బగ్గ సుగుణమ్మ గారు అన్నారు.ఆదివారం గుండివిల్లిపేట సర్వమంగళ కళ్యాణమండపం లో ఆనందం ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ నెల 09 నుంచి 14 తేదీ వరకు ఆనందోత్సవం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్స్ డాక్టర్ కింజరాపు అమ్మ నాయుడు గారు, సందీప్ గారు, సురేంద్ర గారు,మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ గారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కింజరాపు సూర్యనారాయణ గారు,యాళ్ళ వేణుగోపాలరావు గారు,శిమ్మ జగన్నాధం గారు, ముద్దాడ మల్లి గారు మరియు యోగా శిక్షణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే మెండ దాస్ నాయుడు లక్ష్యం



సారవకోట,జలుమూరు జూలై 14,(వార్త): శ్రీకాకుళం జిల్లా పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో గల ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని శత శాతం పరిష్కారాన్ని వైపు ప్రయాణించడమే తమ లక్ష్యంగా భావిస్తున్నాడు జిల్లా టిడిపి తెలుగు యువత అధ్యక్షులు అధ్యక్షులు మెండదాసు నాయుడు పనిచేస్తున్నారు. శ్రీకాకుళం పార్లమెంట్ ఆఫీసులో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తు న్నారు పరిష్కారం కాని సమస్యలు కేంద్ర సంబంధిత ఎమ్మెల్యేలతో ఇతర అధికారులతో చర్చించు తున్నారు ఆయన సేవలను పలువురు అభినందిస్తున్నార .

## కూటమి ప్రభుత్వం రాకతో భవన నిర్మాణ కార్మికులకు మంచిరోజులు



ఇచ్ఛాపురం, జూలై 14, (వార్త) కూటమి ప్రభుత్వ రాక తో భవన నిర్మాణ కార్మికులు కు మంచి రోజులు వచ్చాయని స్వేచ్ఛ వతి ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ ప్రతినిధి రంగాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొన్నారు.గత ప్రభుత్వం హయాంలో కార్మిక రంగం సంక్షోభం లో కూరుకుపోయింది అని అన్నారు. ఉచిత ఇసుక విధానం తో నిర్మాణ రంగం పుంజుకుంటుంది అని అన్నారు.

## సిఎం చంద్రబాబు దృష్టికి భీమా మిత్రల సమస్యలు



ఇచ్ఛాపురం, జూలై 14, (వార్త): సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి భీమా మిత్రల సమస్యలు ని తీసుకుని వెళ్ళారు. ఆదివారం మంగళగిరి లొ రాష్టం మొత్తం ఉన్న 1800 మంది చంద్రన్న బీమా మిత్రలను విధుల్లో కి తీసుకోవాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షురాలు తులసి,దుర్గ, జిల్లా నుండి కల్యాణి, గుణవతి, సునీత పట్నాయక్,మేరీ, ఈశ్వరి, సోమేశ్వరి, కుమారి ,అరుణ, కళావతి, సుజాత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పాల పోలమ్మ సంబరాలు



సంతబొమ్మాళి, జులై 14 (వార్త ): మండలంలో నౌపడ గ్రామంలో ఆదివారం కోర్కెలు తీర్చే తల్లి , కొంగు బగారమైన శ్రీ పాల పోలమ్మ గ్రామ దేవత (బల్లోల సంబరం) సందడిగా గ్రామస్తులు , యువత, లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. పగటి వేషాలు , సినీ కోలాటం, డీజే డ్యాన్సులతో గ్రామంలో అన్ని వీధుల్లో యువకులు సందడి చేశారు. పోలమ్మ తల్లి ఆలయానికి, అన్ని వీధులలో విద్యుత్ దీపాలంకరణతో అందంగా తీర్చిదిద్దారు. రాత్రికి నరసన్నపేట వారిచే సభ్యుల ఆధ్వర్యంలో బుర్రకథ ఏర్పాటు చేశారు. సోమవారం పగటివేషాలు, శివ పార్వతి, అఘోరాలు నృత్యం, మెగా డాన్స్ నిర్వహించబడునని మంగళవారం తెల్లవారుజాము నుండే పసుపు కుంకుమ, మొక్కుబడులు చెల్లించడం, ముర్రాటలతో ఊరేగింపు, తీర్థప్రసాదములు స్వీకరించడం, పులి వేషాలు, రాత్రికి యువకులచే డీజే ఊరేగింపు వంటి కార్యక్రమాలు జరుపబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో గ్రామపెద్దలు, యువకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నేడు మారురథయాత్ర

ఇచ్ఛాపురం, జులై 14, (వార్త): జగన్నాథ రథయాత్ర ఉత్సవాల ముగింపు రోజు మంగళవారం మారు రథయాత్ర జరగనుంది. దీనినే బహుడా అంటారు.ఆదివారం శేషపాన్పు పై పవలించిన శ్రీమహావిష్ణువు అవతారం లో జగన్నాథ స్వామి , ఆదిశేషుని రూపంలో బలభద్ర స్వామి, అనంత సయణునిగా చిన్న జగన్నాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమం లో భాగంగా స్థానిక కళాకారులు గాత్రంపై ఎంకే రావు, మణి కుమారి, కీబోర్డ్ పై ప్రసాద్, డ్రమ్స్ ప్లేయర్ పై ఎస్ పి డి బి విశ్వనాథం తమ సహకారాన్ని అందించారు.



## పేకాట శిబిరంపై దాడి: ఆరుగురు అరెస్ట్

సంతబొమ్మాళి , జులై 14 (వార్త ): పేకాట శిబిరంపై దాడి చేసి మండలంలో నౌపడ గ్రామానికి చెందిన ఆరుగురు ప్రకాటరాయుడులను ఆదివారం అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు నౌపడ ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. వారి వద్దనుండి రూ.2600 దీనం చేసుకున్నట్లు తెలిపారు.

## బాణం గ్రామంలో టీడీపీ అరాచకాలు

### - భర్త లేని ఎస్సీ మహిళ భూమిని దౌర్జన్యంగా దున్నేసిన టీడీపీ కార్యకర్త

పొందూరు, జులై 14 (వార్త): పొందూరు మండలం బాణం గ్రామానికి చెందిన నేదురి జయమ్మ అనే ఒంటరి మహిళ తనకు వారసత్వంగా వచ్చిన భూమిని గత చాలా కాలంగా సాగు చేసుకుంటున్నారు. ఇన్నాళ్లుగా ఎటువంటి సమస్యా రాలేదు కానీ సమయం కోసం కాచుకుకూర్చున్న అగంతకులు టీడీపీ ప్రభుత్వం వచ్చి నెలరోజులైనా కాకముందే ఎటువంటి మగదిక్కు లేదని, నిస్సహాయరాలైన ఆమె ఇప్పుడు తమను ఏమీ చేయలేదని అన్యాయంగా టీడీపీ కార్యకర్తలు ఆమె భూమిని దున్నేసారు. అన్ని పత్రాలు తనవద్ద ఉన్నాకూడా ఇలా దౌర్జన్యంగా తన భూమిని దున్నేయడం అన్యాయమని ఆడపిల్లతో తాను ఎలా బ్రతకాలని ఆమె కన్నీరు మున్నీరుగా విలపిస్తూ పోలీసులకు పిర్యాదు చేసారు. అధికారం వచ్చి నెలరోజులైనా కాకముందే టీడీపీ కార్యకర్తలు, నాయకులు చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలకు బాణం గ్రామప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. కూటమి నేతలకు, అధికార పార్టీకి ఇది ఏమాత్రం తగదని గ్రామప్రజలంతా దుమ్మెత్తిపోస్తున్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి



శ్రీకాకుళం, జూలై 14 (వార్త): విశాఖపట్నానికి చెందిన నారీభేరి సంగీత సంస్థ, కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరం ఎన్జీవో హెూం లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆధ్యంతం సంగీత ప్రియులను అలరించింది. సంధ్యా వేళబి సరాగాల హేల పేరిట ప్రముఖ గాయని కింతలి భాగ్యలక్ష్మి నేతృత్వంలో గాయని గాయకులు శైలజ మెరాజ్, ,పుండరి కుమార్, కింతలి సూర్య ప్రకాష్, చింతా వేంకటేశ్వర రావు, భూషణ్, రామ్ మోహన్ రావు అపాత మధుర గీతాలను ఆలపించారు. రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు, గోవిందరాజులు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొంక్యాన మురళీధర్,డాక్టర్ నిక్కు అప్పన్న, కొంక్యాన వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొంక్యాన ట్రస్ట్ తరఫున గాయని గాయకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా కన్వీనర్ ఎం ఉషశ్రీ, జెసిఐ ప్రతినిధి బందాలం వరలక్ష్మి, కళా రంగ ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




## పెట్టుబడిదారుల సేవలో తరిస్తున్న ప్రభుత్వాలు

### సోంపేట సభలో విఎస్ కృష్ణ

సోంపేట వార్త జులై 14: ప్రైవేటు యజమానులు ప్రయోజనాలను కాపాడేందుకు పాలకులు పర్యావరణానికి తూట్లు పొడుస్తూ వారి సేవల్లో తరిస్తున్నారని, పారిశ్రామిక వేత్తలను కాపాడేందుకే ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయని, ఇందుకోసం చట్టాలను సైతం మార్చేస్తున్నారని మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి విఎస్ కృష్ణ ఆరోపించారు. సోంపేట బీలలో ఆదివారం నిర్వహించిన అమరుల 14 సంస్మరణ సభలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన స్థానిక కళాసి సంఘం వద్ద నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాజకీయ నేరస్తుల పై ఉన్న కేసులు ప్రభుత్వాలు మారుతున్న ప్రతిసారి ఎత్తివేస్తున్నారని , నేరస్తులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తున్నప్పుడు పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమాలు చేస్తున్న ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎందుకు ఉపసంహరించకుండా పాలకులు జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి పాలకుల వల్ల ప్రజాస్వామ్యం అభాసు పాలవుతుందని , అవసరాల కోసం పాలకులు చట్టాలను ఎలా తుంగలో తొక్కుతున్నారో , నిబంధనలకు ఎలా నీళ్లు వదులుతున్నారో , ,గ్రీన్ కోర్టు ఇచ్చిన తీర్పును ఎలా ఉల్లంఘిస్తుందో ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ సోంపేట ఉద్యమమే అన్నారు. ఆర్థికంగా ఈ ప్రాంతీయులు వెనుకబడి ఉండవచ్చునేమో గాని ఉద్యమ పరంగా ఎవరు వెనుక బడలేదని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఇక్కడ అనుమతులు రద్దు కోసం ఈ ప్రాంతీయులు





పోరాటమే అన్నారు. అప్పటి పాలకుల నిర్లక్ష్యం వల్ల 2010 జూలై 14న సోంపేటకు చెందిన ముగ్గురు రైతులు ప్రాణాలు బలి తీసుకున్నారని ఆరోపించారు. పర్యావరణ పరిరక్షణ సమితి సోంపేట అధ్యక్షుడు డాక్టర్ యారడి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఉద్యమకారులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనాధాశ్రమానికి ఎన్ఆర్ఐ భారీ విరాళం



సోంపేట వార్త జులై 14: సీతయ్య ఫౌండేషన్"వానప్రస్థాశ్రమ వృద్ధులు మరియు విధ్యార్ధుల సేవలకు విరాళం రూపంలో ఎన్ఆర్ఐ భారీ ఎత్తున సహాయాన్ని అందించారు. విద్యార్థులకు .."స్కూల్ యూనిఫాం..బూట్లు ను "ధర్మపురం, లొద్దపుట్టి, తేలుకుంచి, హరిపురం" గ్రామాలకు చెందిన దాతల శుక్రవారం అందజేశారు. అలాగే చట్టి.నరేష్ కుమార్.ప్రీతి" దంపతులు మాతృమూర్తులు చట్టి. రాంబాబు.. రవణమ్మ"దంపతులు ఇచ్ఛాపురం మండలం.."ధర్మపురం"గ్రామ వాస్తవ్యులు. ఉద్యోగ రిత్యా "రష్యా "లో విధులు నిర్వర్తిస్తున్న "నరేష్ కుమార్" కుటుంబ సమేతంగా "సీతయ్య ఫౌండేషన్ కు శుక్రవారం వచ్చి .దక్షత లేనటువంటి వయోవృద్ధులకు, అనాథలకు , గిరిజన విద్యార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న "సీతయ్య ఫౌండేషన్ రూ , 2,10,000/ చెక్కు నిర్వాహకులకు అందజేశారు. అలాగే పిట్ట వాసు.. గిరిజ"దంపతులు "ధర్మపురం"గ్రామ వాస్తవ్యులు.మరో.10, 000 హరిపురం"గ్రామ మహిళ రూ 7,500 విరాళంగాఆర్థిక సహాయం అందించారు.24మంది విద్యార్థినీ, విద్యార్థులకు.."స్కూల్ యూనిఫాం..బూట్లు" పంపిణీ చేశారు. ఇదివరకు ఆశ్రమ నిర్మాణములలో సహాయంతో భాగస్వామ్యం పంచుకుంటూ.. కష్ట సమయాన ఆపద్భాందవుడు వలే.. తరచూ ఉదార మనసుతో విరాళం రూపంలో ఆశ్రమ కష్టాలను పంచుకుంటున్న. చట్టి.నరేష్ కుమార్.. ప్రీతి" దంపతులు మరియు "పిట్ట వాసు.. గిరిజ" దంపతులకు మరియు లొద్దపుట్టి.. తేలుకుంచి.. హరిపురం, ధర్మపురం"గ్రామ మహిళా మూర్తుల దాతృత్వానికి.."సీతయ్య ఫౌండేషన్" నిర్వాహకులు గుళ్ల రమేష్ ,మోహనరావు లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దండాలోయ్ దండాలు గరిమెల్లకు దండాలోయ్

శ్రీకాకుళం టౌన్ జూలై 14,(వార్త): తెలుగు రచయిత ల వేదిక అధ్యక్షులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్ వి రమణ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం దేశభక్తుడు, స్వాతంత్ర ఉద్యమం లో బ్రిటిష్ వారిపై తన పాటలు రూపంలో ఎదురోడ్డిన తెలుగు వాడు శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన గరిమెల్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఆర్వి రమణమూర్తి గరిమెళ్ళను ఉద్దేశించి మాట్లాడుతూ గరిమెళ్ళ మంచి దేశభక్తుడని, బ్రిటిష్ వాళ్ళని వెళ్ళగొట్టడానికి తన దేశభక్తి పాటలతో చైతన్యం తెస్తు పోరాటం చేసిన మహా దేశభక్తుడని అన్నారు. మంగిపుడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గరిమెళ్ళ సత్యనారాయణ మన శ్రీకాకుళం జిల్లా లో జన్మించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. పూడి జనార్దన్ 6వతరగతి తెలుగు పాఠం లో ఉన్న గరిమెల్ల సత్యనారాయణ గేయం 'మా కొద్ది తెల్ల దొర తనం 'గీతాన్ని ఆలపించారు. భోగెల ఉమామహేశ్వరరావు 'దండాలోయ్ బాబు దండాలోయ్ గరిమెల్లకు దండాలోయ్ 'కవిత ను చదివి విన్పించారు.జంధ్యాల శరత్ బాబు మాట్లాడుతూ



దేశం కోసం, బడుగు బాలహీన వర్గాల కొరకు గరిమెళ్ల అనేక పుస్తకాలు రచించారని, గారిమెళ్ల సరిఅయిన గుర్తింపు రాలేదని అన్నారు.ఈ కార్యక్రమం లో మంగిపూడి శ్రీనివాసరావు, ఐ. ఎన్. డి. ప్రసాద్, సూర్యనారాయణ, రవికిరణ్ బాలాజీ, కిమ్మి సంతోష్, బి. జగన్నాదం తదితరులు పాల్గొన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413